మహిళలు నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలి

విశాలాంధ్ర - ఆనందపురం: వేములవలస కూడలిలో శుక్రవారం ఆర్ఎంపి ఉత్తరాంధ్ర జోనల్ కార్యాలయంలో ఆర్.ఎం.పి మహిళా సంఘ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. జోనల్ మహిళా కార్యదర్శిని ఎన్. సుగుణేశ్వరి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి మహిళలు పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు జంగం జోషి, అవంతి కంప్యూటర్స్ డైరెక్టర్ కోన ప్రకాష్ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల మహిళా సంఘం సభ్యులు భవాని, అను, కళ, అన్నపూర్ణ, రేవతి, విజయలక్ష్మి, సీతారత్నం మేఘన, గయా రాధిక తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: మహిళలు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని, సాధికారతను పొందాలంటే సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-1 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరాన్ని ఆమె క్రాంతి నగర్‌లో ప్రారంభించారు.

సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమని, వారు ఒకరికి ఒకరు సహకరించుకొని, దేశాన్ని ముందుకు నడపాలని అన్నారు. యూనిట్-2 ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరాన్ని కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా ప్రారంభించారు. యూనిట్- 3 ఆధ్వర్యంలో త్రినాధపురంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరాన్ని సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ జానీస్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, వై.అనసూయా దేవి, వి.అంజలీదేవి తదితరులు పాల్గొన్నారు.

పరవాడ: పరవాడలో వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఎన్ని ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే శక్తిమంతులు కేవలం స్త్రీమూర్తులేనని తెలిపారు. సహనమే మహిళలకు బలమని, శ్రమతో దేనినైనా సాధించగలరని చెప్పారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు ఎన్నో అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చు కోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీపీని సత్కరించారు. వాసవి క్లబ్ అధ్యక్షురాలు పద్మావతి, మాజీ అధ్యక్షుడు భరివిశెట్టి బంగారు బాబు, మహిళలు పాల్గొన్నారు.

యస్.రాయవరం: వైసిపి ప్రభుత్వంలోని మహిళలకు 50 శాతం పైగా రాజకీయంగా ప్రభుత్వపరంగా ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని పాయకరావుపేట నియోజవర్గ వైసిపి ఇన్‌చార్జ్, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. శుక్రవారం అడ్డురోడ్డు తిమ్మాపురంలో తన క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గంలో మహిళ ప్రజా ప్రతినిధులకు మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఎమ్మెస్ ఎం ఇ చైర్మన్ డివి సూర్యనారాయణ రాజు, వైసిపి సీనియర్ నాయకులు దత్తుడు బాబు, బొలిశెట్టి గోవిందరావు, కొణతాల శ్రీనివాసరావు, సీరం నరసింహమూర్తి, లోడగల చంద్రరావు, మహిళా ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పోటెత్తిన శివాలయాలు

విశాలాంధ్ర - కే.కోటపాడు: మహాశివరాత్రి పురస్కరించుకొని మండలంలోని పలు శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. వేకువజాము నుండే భక్తులు ఆయా శివాలయాలను సందర్శించుకుని పూజలు నిర్వహించారు. మండలంలోని చౌదువాడ గొందుపాలెం మేడిచర్ల, ఏ.కోడూరు ఆనందపురం, కే.కోటపాడు, కింతాడ లంకవానిపాలెం, చంద్రయ్యపేటలోని బాట మల్లన్నతో పాటు స్వయంభుగా వెలసిన ఆర్లి శివాలయాల్లో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పలు శివాలయాల్లో మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. కే.కోటపాడు శివాలయంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది.

గాజువాక: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా 72వ వార్డు పరిధి చిన గంట్యాడలో గల పార్వతీ సమేత మంజునాథ స్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల పూడి వెంకటరామయ్య, 72వ వార్డు కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్, గాజువాక లైన్స్ క్లబ్ ప్రతినిధి నున్న శ్రీనివాసరావులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా భక్తి భావంతో మెలగాలని అన్నారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి, స్టాలిన్, నున్న శ్రీనివాసరావు అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రతినిధులు కరణం గోవింద్, ప్రకాష్, ఆలయ అర్చకులు హనుమత్ శాస్త్రి, రవికుమార్ శర్మ పాల్గొన్నారు.

పెదగంట్యాడ: నెల్లిముక్కు శివాలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. పెదగంట్యాడ నెల్లిముక్కు గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాశీ విశ్వేశ్వర స్వామి వారికి తెల్లవారు జాము నుంచి ప్రత్యేక పూజలు చేశారు. 75వ వార్డు కార్పొరేటర్ దంపతులు పులి లక్ష్మీబాయి పులి రమణారెడ్డి మాట్లాడుతూ భక్తులందరికీ ఆయురారోగ్యాలు భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరారు. కార్యక్రమంలో ముద్దూర్తి శ్రీరామ మూర్తి, ద్వారపూడి గురున్నాదం, ముద్దుర్తీ అప్పల రాజు, కొమ్మోజు మహేష్, ముద్దుర్తీ సాంబ శివ రావు ప్రసాద్, ద్వారంపూడి సత్యం, ఈశ్వర రావు, ముద్దుర్థీ రాము, హరి, ముద్దూర్తీ మణికంఠ, దొమ్మేటి నాగరాజు, పిట్ట గురునాథ్ రెడ్డి, అప్పల రెడ్డి, రమణ దొమ్మేటి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్: రామకృష్ణ బీచ్ వద్ద 39వ మహా కుంభాభిషేకం కేంద్ర మాజీ మంత్రి డాక్టర్. టి.సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఉదయం 9 గంటలకు శ్రీ శారదాపీఠం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, స్వాత్మానందేంద్ర సరస్వతి మహాస్వామి, టి. సుబ్బరామిరెడ్డి కుంభాభిషేకాన్ని ప్రారంభించారు. అంతకుముందు వీరభద్ర స్వామి పూజ జరిగింది. మహాకుంభాభిషేకానికి విచ్చేసిన భక్తులచే స్వయంగా పవిత్ర జలాలు, పళ్ళరసాలతో టిఎస్సార్ అభిషేకం చేయించారు. భక్తులకు రుద్రాక్షలు, పసుపుతాళ్ళు పంపిణీ చేశారు. మధ్యాహ్నం స్వామివారి కల్యాణం, హెూమం జరిగింది.

జి.మాడుగుల: మండలంలో మహాశివరాత్రి సందర్భంగా జి.మాడుగుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ శివాలయాలను సందర్శించారు. జి.మాడుగుల, పెదబయలు ఎర్రబయలు గ్రామ శివాలయాలను సందర్శించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టం ఏర్పాటు చేశారు. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని ప్రజలకు సూచించారు.

హెచ్ఎస్ఎల్ వైఎస్సార్‌టీయూసీ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర - మల్కాపురం: హిందూస్తాన్ షిప్ యార్డ్ వైఎస్సార్‌టీయూసీ యూనియన్ భవనంలో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 30 మంది సభ్యులతో కార్యవర్గంను ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా అనపర్తి నూకరాజు, ప్రెసిడెంట్‌గా దొడ్డి రమేష్, ప్రధాన కార్యదర్శిగా పి.చిన్నయసూరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గంలో

ఉన్న 30 మంది సభ్యుల పదవీ కాలం రెండు సంవత్సరాలు. సభ్యులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టిలో పెట్టి సామ, దాన, బేధ దండోపా యాలతో పరిష్కారం చేయించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో చంటిబాబు, నూకరాజు పాల్గొన్నారు.

మహా యజ్ఞానికి ధర్మకర్తకు ఆహ్వానం

విశాలాంధ్ర - సింహాచలం: సింహాద్రి నాధుని శ్రీ సుదర్శన నారసింహ మహా యజ్ఞంకు అనువంశిక ధర్మకర్త పి.అశోక్ గజతిరాజుకు కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు, ప్రధాన అర్చకులు జి. శ్రీనివాసాచార్యులు ఆహ్వాన పత్రిక అందజేసారు. అనంతరం ఆయన చేత గోడపత్రికను విడుదల చేశారు. ఈ మహా యజ్ఞం ఈనెల 26వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరుగనుంది. ఈ మహ యజ్ఞంలో పాల్గొన దలచిన భక్తులకు రూ.3,000/- టిక్కెట్లను కొండపైన ప్రత్యేక కౌంటర్, కొండ కింద శ్రీదేవి కాంప్లెక్స్‌లోనూ, ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేయవచ్చని ఈఓ పేర్కొన్నారు.

సమిష్టి కృషితోనే సత్ఫలితాలు సాధించాం

విశాలాంధ్ర - చింతపల్లి : మండల ఐసిడిఎస్ సిడిపిఓ జీవి రమణి, సూపర్వైజర్ విజయ్ కుమారి, మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా జిల్లా కలెక్టర్ విజయ సునీత పురస్కారాన్ని అందించారు. దుస్సాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రం మెమొంటో అందజేసి అభినందించారు. అదే క్రమంలో స్థానిక సూపర్వైజర్ విజయ కుమారి (చిన్నారి), అంగన్వాడి ఆయా ఆర్.రామతల్లి, అదే క్రమంలో స్థానిక ప్రాజెక్టు పరిధిలోని తమ్మంగుల సచివాలయ మహిళ సంరక్షణ అధికారిని సిహెచ్ కృపారాణి లను సన్మానించి మెమొంటో అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ రమణి మాట్లాడుతూ తమ మండల పరిధిలో ఉత్తమ ఉద్యోగులుగా తమ సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ విజయ సునీత తమను దుస్సాలువాలతో సత్కరించి పురస్కారాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు.

మద్యపాన నిషేదాన్ని

రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో పెట్టాలి

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల

విశాలాంధ్ర - పాయకరావుపేట: మద్యపాన నిషేదాన్ని ప్రతీ రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో పెట్టాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షు రాలు అత్తిలి విమల డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాయకరావుపేటలో మహిళలతో సమావేశం నిర్వహించారు. పోరాడి సాధించుకున్న మహిళా హక్కులు పాలకులు వ్యవహరిస్తున్న తీరు వల్ల ఉల్లంఘించ బడుతున్నాయన్నారు. సమాజంలో సగ భాగం ఉన్న మహిళలు నేటిని ద్వితీయ పౌరులుగానే చూడబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారే తప్ప నిర్ణయాధికారంలో మహిళలను భాగస్వాములను చేయడం లేదన్నారు. ఇంట, బయట, పని ప్రదేశాల్లో లైంగిక వేదింపులకు, వివక్షతను గురవుతూనే ఉన్నారని తెలిపారు. మద్య నిషేదం చేస్తామని అధికారంలోకి వచ్చిన జగన్, మద్యాన్ని నిషేదించకపోగా, నాశిరకం బ్రాండ్లు పెట్టి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బూసి పరమేశ్వరి, బందుల సుబ్బలక్ష్మి, ఎరిపిల్లి రమణమ్మ, తాటిపాక నూక రత్నం, నెలపర్తి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దాడి ఇంటికి కొణతాల

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: మాజీ మంత్రి జనసేన నాయకులు అనకాపల్లి టీడీపీ, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ మాజీ మంత్రి టీడీపీ నాయకులు దాడి వీరభద్రరావు ఇంటికి వెళ్లారు. టిడిపి జనసేన పొత్తులో భాగంగా అనకాపల్లి టికెట్ కొణతాల రామకృష్ణకు కేటాయించిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో తనకు సహకరించాలని, కలిసి పని చేద్దా మని కోరుతూ కొణతాల దాడి ఇంటికి వెళ్లారు. అనంతరం దాడి వీరభద్రలో మాట్లాడుతూ టీడీపీ జనసేన పార్టీ విజయం చారిత్రాత్మక అవసరం అన్నారు. రాష్ట్రం అరాచక పాలన వల్ల అధోగతి పాలవుతుందన్నారు. భూకబ్జాదారులు సంఘ విద్రోహ శక్తులు పెట్రేగిపోతున్నారని అన్నారు. ఇటువంటి తరుణంలో రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఆయన మంత్రివర్గంలో పనిచేసిన రామకృష్ణ సమర్థ వంతమైన పాత్ర పోషించారన్నారు. ఆ సమయంలో తాను శాసనమండలి ప్రతిపక్ష నేతగా వ్యవహరించాలని చెప్పారు. పొత్తులో భాగంగా కొణతాలకు టికెట్టు జనసేన నుండి రావటం జరిగిందన్నారు. అందుకు అందరూ పొత్తు ధర్మాన్ని పాటించాల్సిన అవసరం ఆమోదించాల్సిన అవసరం ఉందన్నారు. కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ దాడి వీరభద్రరావుతో కాలేజీ నుండి అనుబంధం ఉందన్నారు. ఆయన అధ్యాపకుడిగా ఉన్నప్పుడు ఏఎంఏఎల్ కాలేజీలో తాను చదువుకోవడం జరిగిందన్నారు. మా కుటుంబానికి ఆయన ఆత్మీయులు అన్నారు. అయితే రాజకీయంగా విభేదించాల్సిన పరిస్థితి నెలకొందని తిరిగి మళ్ళీ కలిసి పనిచేసే అవకాశం ఏర్పడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొణతాల సత్యనారాయణ, మల్ల రాజా, దాడి జగన్ ప్రభాకర్, విల్లూరి రాము, కాంద్రేగుల కృష్ణప్పారావు, బొడ్డపాటి రాజారావు, బోద్దెడ శంకరరావు, కోటిపల్లి జేజి బాబు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో టిడ్కో ఇళ్లు పూర్తి

విశాలాంధ్ర - నర్సీపట్నం: వైసీపీ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లను పూర్తి చేయడం జరిగిందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం సమీపంలోని నిర్మించిన 300 చదరపు అడుగుల 356 ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడ్కో గృహాలను 2018 మే నెలలో పూర్తి చేయాల్సి ఉందని, టీడీపీ ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. 300 చదరపు గజాల 384 ఇళ్లు 2019 వాటికి పూర్తి కావాల్సి ఉందన్నారు. అయితే కట్టలేదని, 365 చదరపు గజాలకు సంబంధించి 336 ప్లాట్లకు కేవలం 180 మాత్రమే శ్లాబ్ మాత్రమే చేశారన్నారు. అలాగే 430 చదరపు అడుగుల సంబంధించి 1104 ప్లాట్లకు గాను 750కు మాత్రమే శ్లాబ్ వేశారన్నారు. ఇప్పుడు ఉచితంగా అందించిన గృహాలను వైసిపి ప్రభుత్వంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

బాబు-పవన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: బాబు-పవన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ అన్నారు. గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో వడ్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల శంఖారావం కిట్లను బూత్ ఇన్‌చార్జిలకు అందజేసి అవి ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు. లేని పథకాలకు మభ్యపెట్టి ఉన్న పథకాలను పీకేస్తున్న ఈ ముఖ్యమంత్రికి ప్రజలు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారన్నారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి టిడిపి జనసేన గెలుపు తద్యమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, సెక్రెటరీ సత్తిబాబు, జిల్లా నాయకులు కర్రి కన్నారావు, డీవీ అప్పారావు, కల్లేపల్లి శ్రీనివాసవర్మ, సీనియర్ నాయకులు పావడ రమణమూర్తి, జీవి రమణ, సూరిశెట్టి కొంటారావు, కనక సత్యనారాయణ, టిఎస్ మూర్తి, జాన్ రమేష్, నూకరాజు, బొండా శ్రీను, పాల్, గెద్దాడ అప్పారావు, కె.శ్రీను, శిరసపల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ జక్కు నాగమణికి సన్మానం

విశాలాంధ్ర - గొలుగొండ: అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం వైస్ ఎంపీపీ జక్కు నాగమణిని నర్సీపట్నం శాసనసభ్యులు పెట్లఉమాశంకర్ గణేష్ కళావతమ్మ దంపతులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే వారికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలో ప్రతి పల్లె, గ్రామ గ్రామాన శివనామస్మరణతో మారుమోగింది. అనంతవరం గ్రామంలో ధారకొండ శివన్నారాయణ స్వామి ఆలయం, పద్మనాభం గ్రామంలో నారాయణేశ్వర స్వామి ఆలయం, కురపల్లి గ్రామంలో శ్రీ రామచంద్ర రామలింగేశ్వర ఆలయం ఈ దేవాదాయ శాఖ పరిధిలో ఆలయాలే కాకుండా గ్రామాలలో స్థానికులు నిర్మించుకున్న శివాలయాలు కూడా భక్తులతో కిటకిటలాడాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ పరిధిలో గల ప్రతి శివాలయంలో కూడా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాలకు వెళ్లి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యులు సూచనల మేరకు అవసరమైన వారు మందులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యాధికారులు మాట్లాడుతూ ఈ విధంగా శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల చాలామంది ఆయుర్వేద వైద్యం పట్ల అవగాహన పెంపొందించుకుంటారన్నారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

విశాలాంధ్ర - చింతపల్లి: అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరిట అందజేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి గా ఆయననే గెలిపించుకుందామని వైకాపా పాడేరు నియోజకవర్గం సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ గ్రామాల ప్రజల ఆహ్వానం మేరకు ఆయన పలు శివాలయాలను దర్శించుకున్నారు. ఈ క్రమంలో ముందుగా మండలంలోని అంతర్ల గ్రామంలో సోమలింగేశ్వర స్వామి, కొత్త పాలెం పంచాయితీ కిన్నెర్ల గ్రామంలో కోటి లింగాల ఆలయాలను ఆయన దర్శించుకున్నారు. అనంతరం కిన్నెర్ల సచివాలయం 2 పెద్ద వీధి గ్రామంలో గ్రామస్తులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను మహిళలకు వివరిస్తూ రాష్ట్రంలో ఉన్న మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక ప్రభుత్వం వైకాపా అని, ఎన్నో పథకాలతో మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్న జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన ప్రయత్నించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ పోతురాజు బాలయ్య, సీనియర్ నాయకులు జల్లి సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ బూసరి కృష్ణారావు, మాజీ సర్పంచ్ కిట్లంగి రాంబాబు, గ్రామ పెద్ద కవడం కొత్తన్న దొర, కె సోమరాజు, మండల ప్రచార అధ్యక్షులు రాంబాబు, సచివాలయం కన్వీనర్ కిట్లంగి క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు,

పదో తరగతి విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల 1,2 బాలుర పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు భాగ్యవతి సేవా సంఘం అధ్యక్షురాలు, జర్రెల పంచాయతీ సర్పంచ్ బొర్గం భాగ్యవతి 164 మంది విద్యార్థులకు స్టేషనరీ సామగ్రి అందించారు. మొదటగా బాలికల పాఠశాల 1 ప్రధానోపా ధ్యాయులు లక్ష్మి అధ్యక్షతన పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. జర్రెల సర్పంచ్ భాగ్యవతి స్థానిక బాలికల పాఠశాల పదవ తరగతి చదువుకొని రాజకీయ రంగంలో అడుగు పెట్టి జర్రెలపంచాయతీ ప్రజలకు సేవ చేస్తూనే భాగ్యవతి సేవా సంఘం తరపున ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయటం చాలా శుభ పరిమాణం అని పలువురు వక్తలు కొనియాడారు. తన సొంత నిధులు వెచ్చించి 164 మంది గిరిజన విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేయడం సంతోషకరమని భాగ్యవతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బుంగపుట్ సర్పంచ్ నోభిన, జిల్లా విజిలెన్స్ మెంబర్ సోనియా ప్రసన్నకుమార్, వైసీపీ నేతలు వి.నాని బాబు, ఎస్.తిరుపతిరావు, రాజారావు, జి.బాబురావు, ఎస్.శంకర్, వైకుంఠరావు, ఉపాధ్యాయులు బి.సత్యారావు, కూడా రత్నాలమ్మ, శకుంతల, భాగ్యవతి సేవా సంఘం సభ్యులు నాయకం, సురేష్, బి.పూర్ణరావు, రవికుమార్, పూర్ణమ్మ, కె మోహన్ కామేశ్ పాల్గొన్నారు.

గీతం విద్యార్థుల జాతీయ స్థాయి ప్రతిభ

విశాలాంధ్ర - మధురవాడ: ప్రముఖ ఐటి సంస్థ టాటా కన్సల్టెన్సి సర్వీసెస్ (టిసిఎస్) దేశంలోని ఇంజనీరింగ్ విద్యార్థులలో సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలను వెలికి తీసి ప్రోత్సహించడానికి జాతీయ స్థాయిలో ఇటీవల నిర్వహించిన హ్యాక్‌క్వెస్ట్-2024 పోటీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు సత్తాను చాటారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఇంజ నీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులలో ఆవుల సత్య ద్వితీయ స్థానంలో నిలిచి రన్నరప్ ట్రోఫీతో పాటు రూ.1.2 లక్షల నగదు బహుమతిని అందుకోగా మరో విద్యార్థి జి.సాయి తేజ తృతీయ స్థానంలో నిలిచి రూ.70 వేల నగదు బహుమతిని అందుకున్నారు. విజేతలుగా నిలిచిన గీతం విద్యార్థులు అప్లికేషన్ సెక్యూరిటీ, నెట్‌వర్క్ సెక్యూరిటీ, డిజిటల్ ఫోరెన్సిక్స్, ఎథికల్ హ్యాకింగ్, మాల్‌వేర్ ఎనాలసిస్, రివర్స్ ఇంజనీరింగ్ మరియు జావా, పైథాన్ తదితర అంశాలపై తమకు గల పట్టును ప్రదర్శిస్తు జాతీయ స్థాయిలో విజయం సాధించారని గీతం కెరీర్ గైడెన్స్ డైరక్టర్ వంశీ కిరణ్ సోమయాజుల తెలిపారు. కాగా విద్యార్థుల ప్రతిభను కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్.శిరీష, డైరక్టర్ ప్రొఫెసర్ నాగేంద్రప్రసాద్ తదితరులు అభినందించారు.

IN THE COURT OF THE HON'BLE XIX ADDL SENIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT SECUNDERABAD.
OS NO: 49 OF 2023

Between:
M/S. Narayani Steel ......PLAINTIFF
AND
M/S. Polygon Steel Building Systems, & 2 Others ....Defendants
TO
1. M/S. POLYGON STEEL BUILDING SYSTEMS, Rep, by its Partner A.Sateesh Kumar, D.No. 46-16-8/1, Mandavaripeta, Donda parthy, Visakapatnam(AP) & Door No.3-42/1, Ground Floor, Vivekananda Na gar, (beind HP petrol bunk)Yendada, Visa khapatnam-530045. (AP) Both R/o. Sri Ram Properties, Villa No DL/41, II.No.2-22/147, DL/41, Property No.139, Daffodil Villa, Yendada, Visakhpatnam-530045(A.P)
2. Sri. A.Sateesh Kumar, Partner of M/S. POLYGON STEEL BUILDING SYSTEMS, D.No. 46-16-8/1. Mandavaripeta, Donda purthy, Visakapatnam(AP) & Door No.3-42/1, Ground Floor, Vivekananda Nagar, (beind HP petrol bunk) Yendada, Visakha patnam-530045.(AP) Both R/o. Sri Ram Properties, Villa No.DL/41, H.No.2-22/147, DL/41, Property No.139, Daffodil Villa, Yendada, Visakhpatnam-530045(A.P)
3. A.Parvathi Himabindu W/o. A. Sateesh Kumar, Partner of M/S, POLYGON STEEL BUILDING SYSTEMS, D.No. 46-16-8/1, Manda varipeta, Dondaparthy, Visaka patnam (AP) & Door No. 3-42/1, Ground Floor, Viv ekananda Nagar, (beind HP pe trol bunk) Yendada, Visakhapatnam-53 0045.(A.P) Both R/o. Sri Ram Properties, Villa No. DL/41, H.No.2-22/147, DL/41, Property No. 139, Daffo dil Villa, Yendada, Visakhpatnam - 50045(A.P)

Please take notice that the Plaintiff has instituted the above suit against you for recovery of money, you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 30th day of April, 2024 at 10-30 O' clock in the forenoon to answer the claim, and further you are hereby directed to file within 30 days of service of this summon a written statement of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defense.

(BY ORDER OF THE COURT)
G.V.R.V.REDDY,Advocate
6-3-609/10, ANANDNAGAR,
Khairatabad, Hyderabad-4

అపోలో హాస్పిటల్స్ మహిళా ప్రో హెల్త్ ప్యాకేజ్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -విశాఖ సిటీ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగరంలోని అపోలో హాస్పిటల్స్‌లో వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరో హించిన మహిళామణులను ఆహ్వానించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పురుషులకు దీటుగా మహిళలు కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారని, అయితే గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఇంకా వెనకబడి ఉండడం విచారకర మన్నారు. ప్రముఖ మహిళా వైద్యులు డా. సాయి రమాదేవి ఇతర మహిళా వైద్యులు, హెచ్‌ఆర్ హెడ్ కుమారస్వామి, కార్పొరేట్ రిలేషన్స్-డీజీఎం విజయసారథి ఆధ్వర్యంలో ఈ మహిళా ప్రో హెల్త్ వెల్నెస్ ప్యాకేజీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శశి ప్రభ, పోక్సో జడ్జ్ జస్టిస్ జి ఆనంది, జి.మల్లిక రత్న కుమారి, వైభవ్ జ్యువెలర్స్ అధినేత్రి, విశాఖ వ్యాలీ స్కూల్ ప్రధానో పాధ్యాయురాలు డాక్టర్ ఈశ్వరి ప్రభాకర్, జిల్లా క్రీడా అధికారిణ జూన్గాల్యెట్ రొడ్రిగ్స్, జీతో సంస్థ అధినేత్రి ప్రేరణ బైద్, ప్రముఖ ఆర్జే షర్మిల, యో వైజాగ్ మ్యాగజైన్ అధినేత్రి శిల్పాంజని, దంతు షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న గొర్లె

విశాలాంధ్ర - పెందుర్తి: సబ్బవరం మండలం మొగలి పురం శివారు గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి తీర్థం శుక్రవారం వైభవంగా జరిగింది. ఉదయం నుండి భారీ సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎద్దుల పరుగు పందాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భారతీయ జనతా పార్టీ పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమానికి ఆయన ఆర్థిక సాయం అందించారు. గండి దేవుళ్ళు వెన్నెల శంకర్, కోటాన దేవుడు, రాయవరపు శ్రీనివాసరావు తదితర గ్రామ పెద్దలు రాము నాయుడుకు స్వాగతం పలికారు.

దామెర్ల రామారావు జయంతి

విశాలాంధ్ర - మల్కాపురం: ప్రముఖ భారతీయ చిత్రకారులు దామెర్ల రామారావు జయంతి ఉత్సవాన్ని స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాల యంలో చిత్రకళా పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దామెర్ల రామారావు చిత్రపటానికి పూలమాలను ప్రముఖ పాత్రికేయులు ఎస్.చలపతిరావు వేసి నివాళులర్పించారు. రాజమండ్రిలో జన్మించిన దామెర్ల చిన్నతనం నుండి చిత్రకళలో అద్భుత ప్రతిభను చూపించారని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులు శ్రీనివాస మనోహర్, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ "హంస"కు అధికార గుర్తింపు



విశాలాంధ్ర - గొలుగొండ: వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ (హంస) రాష్ట్ర ప్రభుత్వం మొదటి సారిగా అధికారికంగా గుర్తించడం పట్ల ప్రజా సంకల్ప వేదిక (ఆర్టిఐ) రాష్ట్ర కార్యదర్శి జక్కు నరసింహామూర్తి హర్షం వ్యక్తం చేస్తూ గుర్తింపునకు కృషిచేసిన రాష్ట్ర నాయకులు అరవ పాలుకు అభినందనలు తెలియజేశారు. విలేకరులతో మాట్లాడుతూ ఆరోగ్యశాఖలో ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో అరవ పాల్ జిల్లాలో డి.సూరిబాబు, చినబాబు, రేవతి రావు, శ్రీకాంత్‌లు కృషి చేస్తున్నారని అన్నారు. ఏపీ హంసకు అధికారిక గుర్తింపు లభించడం మంచి పరిణామం అన్నారు. అభినందనలు తెలిపిన వారిలో జిల్లా అధ్యక్షులు ముప్పిన వెంకటరమణ, ఉపాధ్యక్షులు పొట్ల రాజా, దుల్ల వీరబాబులు ఉన్నారు.

గొన్న కళాశాలలో మాతృ భాష దినోత్సవం



విశాలాంధ్ర - పరవాడ: గొన్నవాని పాలెం గొన్న కళాశాలలో బిఎస్ అండ్ హెచ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జీసీపీఈ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభు కరుణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బహుభాషా, బహుళ సాంస్కృతిక సమాజాలు వారి భాషల ద్వారా ఉనికిలో ఉన్నాయని, ఇవి సాంప్రదాయ జ్ఞానం, సంస్కృతులను స్థిరమైన మార్గంలో ప్రసారం చేసి సంరక్షిస్తాయని తెలిపారు. అభివృద్ధిలో, సాంస్కృతిక వైవిధ్యం, సాంస్కృతిక సంభాషణలను నిర్ధారిం చడంలోను, సహకారాన్ని బలోపేతం చేయడంలోను, అందరికీ నాణ్యమైన విద్యను పొందడంలోను, సమ్మిళిత జ్ఞాన సమాజాలను నిర్మించడంలోను, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంలోను, ప్రయోజనాలను వర్తింపజేయడానికి రాజకీయ సంకల్పాన్ని సమీకరించడంలోను భాషలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొన్న కళాశాల సెక్రెటరీ గొన్న హేమచంద్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎస్ఎస్ మూర్తి, విభాగ అధిపతి, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోటు పెర్రీ పాయింట్ పరిశీలన



విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం కటుకూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవానికి మండలము నుండి తరలి వెళ్లే భక్తజనులకు జీడి గుప్ప గ్రామం గోదావరి నది వద్ద అవతలి ఒడ్డుకు దాటించేందుకు టూరిజం వారి సహాయంతో ఏర్పాటుచేసిన ప్రత్యేక బోట్లను స్థానిక తహసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన జోగా



విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం అనకాపల్లి పర్యటన సందర్భంగా చోడవరం నియోజకవర్గం బుచ్చయ్యపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జోగా కొండబాబు తన అనుచరులతో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో రాబోయే సార్వత్రిక ఎన్నికలలో శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీకి బుచ్చయ్యపేట మండలంలో పదివేల ఓట్ల మెజారిటీకి తగ్గకుండా అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర -సింహాచలం: శివరాత్రి సంద్భంగా ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి క్షేత్ర పాలకులు బాల త్రిపురాంతక స్వామి, కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు కిట కిటలాడారు. అదేవిధంగా 89, 92, 93, 98 వార్డుల్లో ఉన్న శైవ క్షేత్రాల్లో ఆలయాల వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

చీడికాడ: మహా శివరాత్రి సందర్భంగా శుక్రవారం మండలంలోని ఖండివరం, ఎల్బి పట్నం, చీడికాడ, తురువోలు గ్రామాలలో శివాలయాలు కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధనలు నిర్వహించారు.

రంపచోడవరం: మండలంలోని రంప గ్రామంలో వెలిసిన భ్రమరాంబ మల్లికార్జున వారి స్వామి శివరాత్రి ఉత్సవాల సందర్భంగా రంపచోడవరానికి చెందిన భాను సప్లై కంపెనీ

ప్రొప్రైటర్ బత్తిన శ్రీనివాసరావు బత్తిన లక్ష్మి దంపతులు సుమారు పదివేల మంది భక్తులకు అన్నసంతార్పణ ఏర్పాటు చేశారు. రంపచోడవరం వర్తక సంఘాల ఆధ్వర్యంలో శివాలయానికి వచ్చిన భక్తులందరికీ పులిహోర అందించారు.

మారేడుమిల్లి: శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శ్రీ గౌరీ సమేత శ్రీ ఏక నాదేశ్వర ఆలయంలో భక్తులు శుక్రవారం తెల్లవారు జాము నుండే భక్తి శ్రద్ధలతో స్వామి

వారిని దర్శిం చుకున్నారు. తదుపరి ఆలయం ప్రాంగణంలో కమిటీ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రాంబాబు, కమిటీ మెంబర్ గురునాద్ పాల్గొన్నారు.

వి.ఆర్.పురం:

అల్లూరి సీతారామరాజు జిల్లా మండల ంలోని వడ్డిగూడెం గ్రామంలో అతి పురాతన దేవాలయంలో వెలసిన శ్రీ సతి పార్వతి రుద్ర కోటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు స్వామివారిని దర్శించుకునేందుకు తరలి వచ్చే భక్త జనులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ ఎం.చిన్నబాబు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

విశాఖ సిటీ: స్థానిక 12వ వార్డు పెదగదిలి గ్రామంలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అధ్యక్షులు కోలా బంగారయ్య ఆధ్వర్యంలో శివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెల్లవారి నుండే భక్తులు శివనామ స్మరణతో స్వామివారిని దర్శిం చుకుని పంచామృత అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు ప్రసాదం అందజేశారు. విశాఖ నగర మేయర్ గొలగని హరి వెంకట కుమారి శ్రీని వాస దంపతులు, 12వ వార్డ్ కార్పొరేటర్ రోహిణి రామన్ దంపతులు శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహా శివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్తులకు వారి చేతుల మీదుగా తీర్థం ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి చల్లా రాజు, పాల్తేరు శ్యామ్, ఒమ్మి వెంకటి, బొట్ట కనకరాజుతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

యస్.రాయవరం: మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడినవి. శుక్రవారం తెల్లవారుజాము నుండి భక్తులు శివాలయాలకు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హర హర మహాదేవ శంభో శంకర అనే నినాదంతో శివాలయంకు రావడం జరిగింది. ఎస్ రాయవరం బుగ్రేశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకాలు నిర్వహించారు.



పెద ఉప్పలం శివాలయంలోని పాయకరావుపేట నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు ప్రత్యేక పూజలు చేశారు. ధర్మవరం గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి వద్ద శివరాత్రి సందర్భంగా భారీ తీర్థం జరిగింది. భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయడంతో భక్తులు వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు.

చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని చట్టి గ్రామ శివారులలో స్వయంభు గాదే రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శివరాత్రి సందర్భంగా వేలాది భక్తులతో కిటకిటలాడింది. చతిస్గడ్ రాష్ట్రం , తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాల నుండి కూడా భక్తులు వేలాదిమందిగా



తరలి వచ్చి శివుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. బ్రహ్మకుమారి కాలేశ్వరం వారిచే దేశంలో ఉన్న అన్ని శివాలయాల మోడల్ శివలింగాలను ప్రదర్శించారు. శివలింగాలను సందర్శించిన ప్రతి భక్తునికి బ్రహ్మకుమారి సమాజానికి సంబంధించిన బుక్లెట్స్ ను, ప్రసాదాన్ని పంచిపెట్టారు. అలాగే ప్రతి ఏడాది భద్రాచలానికి చెందిన యడ్లపల్లి రామారావు రెడ్డి సతీష్ కుమార్ పసుపులేటి రామకృష్ణ వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. డిప్యూటీ డిఎం హెచ్ ఓ పుల్లయ్య ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఏడుగురాళ్లపల్లి డాక్టర్ విశ్వ చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్, గజేంద్ర కుమార్ , ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

ఉద్యోగాల పేరుతో టోకరా

విశాఖలో నకిలీ పోలీసుల అవతారంలో మోసం

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: పోలీస్ శాఖలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి రూ.3 కోట్లు వసూలు చేసిన జంటను విశాఖ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ యూనిఫాంతో ఫోటోలు, పోలీస్ అధికారిగా చలామణీ అవుతూ నిరుద్యోగుల్ని నిండా ముంచాడు. నిందితుడు ప్రియురాలితో కలిసి అమాయకుల నుంచి రూ.3 కోట్లు వసూలు చేసినట్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుర్తించారు. నిందితుల్ని హైదరాబాద్‌లో తలదాచుకున్నట్టు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విశాఖలో పోలీస్ యూనిఫాం అడ్డుపెట్టుకుని ఓ జంట నిరుద్యోగుల్ని నిండా ముంచింది. పోలీస్ శాఖలో ఉద్యోగులమని నిరుద్యోగుల్ని నమ్మించిన ఓ జంట దాదాపు 30మంది నుంచి రూ.3కోట్ల రుపాయలు వసూలు చేశారు. పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి లక్షలు వసూలు చేశారు. ఘరానా మోసాలకు పాల్పడే పాత నేరస్తుడిగా గుర్తించారు. గతంలో కూడా ఇదే తరహా నేరాలకు పాల్పడిన నిందితుడు తాజాగా ప్రియురాలితో కలిసి పోలీస్ డ్రామాకు తెరతీసినట్టు గుర్తించారు. ఉద్యోగాల పేరుతో అమాయకుల్ని మోసం చేసిన ఘటనలో గతంలో అరెస్టైన నిందితుడు హనుమంతు రమేష్, అతని ప్రియురాలితో కలిసి తాజా మోసానికి పాల్పడినట్టు గుర్తించారు. ఆర్థిక నేరాలు, మోసాలకు పాల్పడే హనుమంతు రమేష్‌పై విశాఖపట్నం అడవివరంలోని ఆర్ఆర్ టవర్స్‌లో ఉంటున్నాడు. ఇటీవల ఓ యువతితో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నాడు. పోలీసు శాఖలో ఉన్నత ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ యువకులకు ఆశ చూపించారు. వీరికి పలువురు మధ్యవర్తులు సహకరించారు. హనుమంతు అతని ప్రియురాలితో కలిసి

పోలీస్ యూనిఫాంలలో బాధితుల్ని కలిసేవారు. మధ్యవర్తులు కూడా పోలీసులుగా భ్రమింపచేసేవారు. ఇలా ఒకరికి తెలియకుండా ఒకరి నుంచి దాదాపు 30 మంది నుంచి రూ.3 కోట్ల వసూలు చేశారు. ఉద్యోగాలు రాకపోవడం, డబ్బులు తీసుకున్న తర్వాత పత్తా లేకుండా పోవడంతో బాధితులు పోలీసుల్ని ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగారు. నిందితుడు రమేష్ అక్కా చెల్లెళ్లైన ఇద్దరు యువతుల్ని పెళ్లి చేసుకుని మరో యువతితో కలిసి నేరాలకు పాల్పడుతున్నట్టు గుర్తించారు. నేరంలో కుటుంబ సభ్యుల ప్రమేయంపై విచారణ జరుపుతున్నారు.

రియల్‌మీ 12 సిరీస్ 5జీ విడుదల

విశాలాంధ్ర - విశాఖపట్నం: భారతదేశపు అత్యంత విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్ సర్వీస్ ప్రొవైడర్ రియల్‌మీ తాజాగా రియల్‌మీ 12 సిరీస్ 5జీని లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. రియల్‌మీ 12 సిరీస్ 5జీ ప్రస్తుతానికి రియల్‌మీ 12జి 5జీ, రియల్‌మీ 12 5జీ అనే రెండు అద్భుతమైన స్మార్ట్‌ఫోన్‌లను పరిచయం చేసింది. రియల్‌మీ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇది దాని పునరుద్ధరించిన వ్యూహం అయిన 'మేక్ ఇట్ రియల్', యువ వినియో గదారులతో ప్రతిధ్వనించే రిఫ్రెష్ బ్రాండ్ గుర్తింపుతో ప్రతిబిం బిస్తుంది.ప్లస్ అనుభవాన్ని ఆఫర్ చేస్తూ మధ్య రేంజ్ ప్రామాణిక స్మార్ట్‌ఫోన్స్‌ని ఆఫర్ చేస్తుంది. రియల్‌మీ 12జి 5జీ అనేది ఒక స్టాండ్ ఔట్ స్మార్ట్‌ఫోన్.

ఇది విభాగంలో మొదట ఉన్న 50 ఎంపీ సోనీ ఎల్‌వైటీ-600 ముఖ్యమైన కెమెరాతో ఆప్టికల్ ఇమేజ్ స్టేబులైజేషన్, 2 ఇంతల ఇన్ సెన్సార్ జూమ్‌ని, సినిమేటిక్ 2 ఎక్స్ పోర్ట్రెయిట్ మోడ్‌ని, డిఎస్ఎల్ఆర్ లాంటి పోర్ట్రెయిట్స్‌ని ఇది సరైన రీతిలో తీస్తుంది. రియల్‌మీ 12జి 5జీ పయనీర్ గ్రీన్, నావిగేటర్ బీజ్ రంగుల్లో అందుబాటులో ఉంది. ఇది 8జీబీ+128జీబీ ఫోన్ ధర రూ.20999, 8జీబీ+256 జీబీ ధర రూ.21999 రెండు స్టోరేజ్ రకాలలో అందుబాటులో ఉంటుంది.

ఓలా ఎలక్ట్రిక్ ఎస్1పై మార్చి31 వరకు రూ.25 వేలు తగ్గింపు

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఓలా ఎలక్ట్రిక్ తన ఎస్1 స్కూటర్ పోర్ట్ ఫోలియోపై మార్చి నెలలో రూ.25,000 వరకు ధర తగ్గింపును ప్రకటించింది. ఈ ప్రకటన భారతదేశం వాహనరంగ విద్యుదీకరణ ప్రయత్నాలను వేగవంతం చేయడానికి, ఈవి స్వీకరణకు ఉన్న అన్ని అడ్డంకులను అధిగమించడానికి కంపెనీ అతిపెద్ద కర్తవ్యాన్ని కొనసాగించడం లక్ష్యంగా పెట్టుకుంది. అద్భుతమైన వెర్టికల్లీ ఇంటిగ్రేటెడ్ అంతర్గత సాంకేతికత, తయారీ సామర్థ్యాలు, ఉత్పాదక ప్రోత్సాహకాలకు అర్హతతోపాటు కంపెనీ బలమైన వ్యయ నిర్మాణం కారణంగా ఓలా తమ వాహనాలను అత్యంత సరసమైన ధరలో అదించగలు గుతుంది. ఫేమ్ 2 (ఫాస్టర్ అడాప్షన్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్ తయారీ) పథకం 2024 మార్చి 31న ముగిసే అవకాశం ఉన్నందున, ఈవిల ధరల్లో మార్పులు ఉండవచ్చు. కావున, ఓలా ఎస్1ని కొనుగోలు చేయడానికి ఇదే ఉత్తమ సమయం. ఇది సంవత్సరానికి రూ 30,000 వరకు పొదుపుకు అవకాశాన్ని ఇస్తుంది.

కంటెంట్ సృష్టికర్తలకు అనువైన వెస్టర్న్ డిజిటల్ గైడ్

విశాలాంధ్ర - విశాఖపట్నం: భారతదేశంలో కంటెంట్ సృష్టికర్తల సంఖ్య పెరుగుతోంది. 2022లో 80 మిలియన్ల క్రియేటర్‌ల నుండి 2023 నాటికి 100 మిలియన్లకు చేరింది. అయితే కంటెంట్ నిల్వచేయడం పెద్ద సవాల్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఎస్ఎస్‌డీలు (సాలిడ్ స్టేట్ డ్రైవ్‌లు) పెద్ద ఫైల్‌లను త్వరగా యాక్సెస్ చేయగలవు, ఫలితంగా మీరు పని చేస్తున్నా లేదా కంటెంట్ స్ట్రీమింగ్ చేసినా త్వరగా బూట్ సమయాలు, పనితీరును పొందవచ్చు. వీడియో ఎడిటర్‌ల కోసం, ముడి డేటా, హెవీ ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్‌తో పని చేస్తున్నప్పుడు సమయం విలువైనది. డబ్ల్యుడీ బ్లూ ఎస్ఎస్580 ఎన్‌వీఎంఈని ఉపయోగిం చడాన్ని పరిగణించవచ్చు. ఇది 2టీబీ వరకు నిల్వ సామర్థ్యానికి ప్రసిద్ధి చెం దింది. అలాగే, పెద్ద ఫైల్‌లు, బ్యాకప్‌లు, మల్టీమీడియా కంటెంట్‌ను నిల్వ చేయ దానికి అవసరమైన అదనపు నిల్వ సామర్థ్యాన్ని అందించే బాహ్య డ్రైవ్‌లు అవసరం.

వాటిలో ఒకటి శాన్‌డిస్క్ ప్రొఫెషనల్ జీడ్రైవ్ అనేది ఎంటర్‌ప్రైజ్-క్లాస్ హార్డ్ డ్రైవ్ కావచ్చు, ఇది ఏకంగా 22టీబీ వరకు భారీ నిల్వలో అందుబాటులో ఉంటుంది - బ్యాకప్ చేయడానికి మరియు మరిన్ని ఫోటోలు, వీడియోలు, ఇతర కంటెంట్‌ను యాక్సెస్ చేయడానికి ఇది సరైనది.

ఆసియా రోడ్ రేసింగ్ ఛాంపియన్‌షిప్ కోసం ఇండియన్ ఆయిల్, ఎఫ్ ఐ ఎం భాగస్వామ్యం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆసియా రోడ్ రేసింగ్ ఛాంపియన్‌షిప్ (ఏఆర్ఆర్సీ) కోసం అధికారిక ఫ్యూయల్ భాగస్వామ్యానికి ఎఫ్ఐఎం (ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి మోటోసైక్లిస్మే), ఇండియన్ ఆయిల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం మూడేళ్ల పాటు ఉంటుంది. ఏఆర్ఆర్సీ ఈవెంట్‌లలో 'స్టార్మ్ అల్టిమేట్ రేసింగ్ ఫ్యూయల్' కేటగిరీ 2 రేస్ ఇంధనాన్ని అందించనుంది. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ చైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ గుజరాత్ రిఫైనరీలో ఈ స్టార్మ్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇండియన్ ఆయిల్ విభిన్నమైన, ప్రతిష్టాత్మకమైన ఉత్పత్తి శ్రేణిలో ఒక ముఖ్యాంశమన్నారు. ఇందులో ఏవీ గ్యాస్ 100 ఎల్ఎల్, రిఫరెన్స్ ఇంధనాలు కూడా ఉన్నాయన్నారు. స్వయం విశ్వాసం (ఆత్మ నిర్భర్ భారత్), సాంకేతిక పురోగతికి భారతదేశం నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ రంగంలో 'స్టార్మ్' రాక 'మేక్ ఇన్ ఇండియా'ను ప్రోత్సహించడంలో ప్రత్యేక ఇంధనాలను ఉత్పత్తి చేయడంలో ఇండియన్ ఆయిల్ నైపుణ్యం ఎనలేనిదన్నారు.

త్రిపురాంతక స్వామి తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర - ఆనందపురం: మహాశివరాత్రి పురస్కరించుకొని ఆనందపురం మండలంలో ఉన్న గోరింట, మధుర, ఎర్రవాని పాలెం, సియాద్రి మెరక అరిగిమెరక గ్రామాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ త్రిపురాంతక స్వామి తీర్థ మహోత్సవములను వైఎస్ఆర్సిపి నాయకులు పినిశెట్టి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా జరిపారు. ముందుగా కోలాట బృందాలు 18 జట్లు ఇందులో పాల్గొన్నాయి. విజేతలుగా గెలుపొందిన నాలుగు జట్లకు మొదట 8 వేలు, ద్వితీయ 6 వేలు, ద్వితీయ 4 వేలు, 2 వేలు నాలుగో బహుమతులు అందించారు. అలాగే వాలీబాల్ జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. పాల్గొన్న ప్రతి జట్టుకు 1000 రూపాయలు నగదు అందజేశారు. అలాగే శివరాత్రి పర్వదినాన ఆలయం వద్ద సుమారు 2500 మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఉత్సవ కమిటీ, కోలాట బృందాలు, వాలీబాల్ క్రీడాకారులు ,గ్రామ పెద్దలు ,ప్రజలు కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో ట్రేడింగ్‌లో ఉన్న ఘుని కమ్మ- 2

కోటి దాటుతున్న వీక్షకులు

విశాలాంధ్ర - విశాఖపట్నం: రాజస్థాన్ సంస్కృతి, సాంప్రదాయాలు, వారి వస్త్రధారణ ,కుటుంబ వ్యవస్థ, పెళ్లిళ్ల పండగలు ఇక్కడి పరిస్థితులు, పోకడలకు అద్దం పడుతూ, ఆ ప్రాంతం వారి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేసేందుకు, అద్భుతమైన పాట రూపొం దించారని నిర్వాహకులు తెలిపారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా మంచి ప్రాచుర్యం పొందిందన్నారు. "ఘుని ఖమ్మ 2"సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుందన్నారు. గాయకులు తన శ్రావ్యమైన గాత్రంతో మొత్తం రాజస్థాన్ హృదయాలను గెలుచుకున్నారన్నారు. ఈ అద్భుతమైన ప్రాజెక్ట్‌లో, సంగీతం యువ సంగీతదర్శకుడు "సందీప్ దధీచ్" చాలా చక్కగా రూపొందించారని, రాజస్థాన్ అంతటా అతని సంగీత మాయాజాలం యువతను విశేషంగా ఆకట్టుకుందన్నారు. ఈ పాటను రెండు వారాల్లో దాదాపు కోటి మంది వీక్షించారని, వీరి సంఖ్య రానురాను పెరుగుతుందన్నారు. ఏరియా 51 ప్రొడక్షన్స్ లో కిషన్ రాథోడ్ నిర్వహణలో ఈ ఆల్బమ్ ఘుని ఖమ్మ -2వి గా చిత్రీకరించారని, ఘుని ఖమ్మ -1 కూడా ఇదే ప్రాచుర్యం పొందిందన్నారు. ఇందులో నటీ నటులు గా ఎస్పీ జోధా, పాయల్ శకావత్ ,కిషన్ రాథోర్, పరుల్ చౌహాన్, సోలార్ రేఖ నిషా శర్మ నటించగా, లిరిక్స్ సందీప్ దదీచ్, జితేంద్ర శివ, సంగీతం సందీప్ దదీచ్. డిస్టప్ ఎస్పి జోధా, నిర్మాత కిషన్ రాథోర్ వ్యవహరించారన్నారు. జైపూర్‌కి చెందిన కిషన్ రాథోడ్ గతంలో అనేక చిత్రాలకు నిర్వహణ బాధ్యత చేపట్టారని, జైపూర్‌లో సేవా కార్యక్రమాల చేపడుతుంటారని చెప్పారు.

అంగన్వాడీ సూపర్‌వైజర్ ఈశ్వరమ్మకు అవార్డు

విశాలాంధ్ర - చీడికాడ: వెస్ట్ అంగన్వాడి సూపర్వైజర్‌గా ఏలూసూరి ఈశ్వరమ్మ అనకాపల్లి ఎంపీ బీశెట్టి సత్యవతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మండలంలోని చినగోగాడ క్లస్టర్ గ్రేడ్-1 అంగన్వాడి సూపర్వైజర్‌గా పనిచేస్తున్న ఈశ్వరమ్మ తమ విధులు అంకితభావంతో నిర్వహించడం పట్ల ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా సత్యవతి చేతుల మీదుగా శుక్రవారం అవార్డు అందుకున్నారు. అంగన్వాడి పీడీ అర్జడి, ఆమె భర్త పెదమట్ల తాతాజీ సిబ్బంది ఆమెను అభినందించారు.

ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - పీఎం పాలెం: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గంలో పోలి పల్లి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ మధురవాడ ఏరియా లబ్ధిదారులకు ప్రధాన మంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లు బిజేపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు ఆధ్వర్యంలో వైసీపీ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి డబ్బీరు ప్రశాంతి, ఆంధ్రప్రదేశ్ శిష్ట కరణం సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ లయన్ డొంకాడ అనిల్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. లబ్దిదారులకు ప్రతి నెల గ్యాస్ సిలిండర్ తీసుకున్నప్పుడు ప్రతి ఒక్కరూ మీ బ్యాంక్ అకౌంట్లో 300 రూపాయలు జమవుతుందని మీ అందరికీ గ్యాస్ సిలిండర్ 600/- వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారు సుబ్బరాజు, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

'రంప'లో పక్కా భద్రతా ఏర్పాట్లు

విశాలాంధ్ర - రంపచోడవరం: మండలంలోని రంప గ్రామంలోని శివాలయాలకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్ హదహళ్లి పేర్కొన్నారు. శుక్రవారం రంప గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం చేసుకున్నారు. పురోహితుడు ప్రసన్న కుమార్ అడిషనల్ ఎస్పీ చేత పూజలు చేయించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్, పురోహితులు ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెయిన్బో ఆధ్వర్యంలో బీచ్ రోడ్‌లో వాకథాన్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల యొక్క ఆరోగ్య ప్రాధాన్యతపై అవగాహన పెంపొందించడానికి రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్, బర్త్ రైట్ బై రెయిన్ బో వాకథాన్‌ని నిర్వహించింది. ఆర్ కె బీచ్‌లోని కాళి మాత ఆలయం నుండి ప్రారంభమై వైఎంసిఏ వరకు సాగిన ఈ వాకథాన్ లో వివిధ రంగాల నుండి(విద్యా, వైద్య, వ్యాపార తదితర) వెయ్యి మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ మేయర్ గోలగని హరి వెంకట కుమారి ముఖ్య అతిథిగా విచ్చేసారు. జీవీఎంసీ కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ, డిసిపి వెంకట రత్నం, పి.లీ ఫార్మా లిమిటెడ్ లీ హెల్త్ డొమైన్ డైరెక్టర్ ఆళ్ళ లీలా రాణి, సావిత్రి భాయి పూలే చారిటెబుల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్ పర్సన్, ఆల్ ఇండియా బాడీ అండ్ ఆర్గన్ డోనర్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ గూడూరు సీతామహా లక్ష్మి పాల్గొన్నారు.

అందరూ సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో 91, 92 వార్డుల కన్వీనర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. బెహరా నివాసం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోర్ టు డోర్ కార్యక్రమంలో

వాలంటీర్లతో పాటు అన్ని బూతుల కమిటీలు చురుగ్గా పాల్గొనాలన్నారు. 92వ వార్డు స్థానిక జీవీఎంసీ రైతుభజార్ దరి వార్డు ఆఫీసులో మహిళా పారిశుధ్య కార్మికులతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, ఎఫ్‌టిఏ రాజేష్ పాల్గొన్నారు.

పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

విశాలాంధ్ర - చింతపల్లి: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం విశ్వ బ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక హనుమాన్ కూడలి వద్ద వీరబ్రహ్మేంద్ర సేవ సంఘం ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు లక్కోజు నాగభూషణం, కిలో పూర్ణచంద్రరావు, బేత నాగు, నాగేశ్వరరావు, అధిక సంఖ్యలో విశ్వబ్రాహ్మణులు, భక్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

పుచ్చ విజయకుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర – నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీ ప్రథమ పౌరురాలి గా ఉన్న నన్ను కించపరిచే విధంగా, దళితుల మనోభావాలు దెబ్బతీసేలా ఆవాకులు చవాకులు పేలిన ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుచ్చల విజయకుమార్ తనకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి డిమాండ్ చేశారు. పుచ్చ విజయకుమార్, కొంతమంది టిడిపికి చెందిన దళిత నాయకులు, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు, అతని కుమారుడు చింతకాయల విజయ్ లు కలిసి తనను అవమానపరిచేలా బహిరంగంగా మాట్లాడిన అంశంపై టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంతి కుమార్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత నెల 24వ తేదీన నర్సీపట్నంలో 30 అడుగుల రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆవిష్కరణ కార్యక్రమం తన పర్యవేక్షణలో జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి ఇబ్బందులు లేకపోయినప్పటికీ కొంతమంది టీడీపీ దళిత నేతలు, టిడిపి నాయకులు కలిసి తమ ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి తనను కించపరచ విధంగా మాట్లాడే అవమానానికి గురి చేశారన్నారు. అంబేద్కర్ విగ్రహంలో జననం తేదీ మరణం తేదీ సక్రమంగానే ఉన్నప్పటికీ విగ్రహాల వద్దకు రాత్రి వేళలో వెళ్లి తన ప్రతిష్టకు అగౌరవ పరిచే విధంగా దళిత రావాలని కూడా చూడకుండా మున్సిపాలిటీలో తాను ఒక డమ్మీ చైర్ పర్సన్ అని పరిపాలన చేతకాని దానిని నోటికి వచ్చినట్టు మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిం చారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని తమ ప్రభు త్వానికి తమ ఎమ్మెల్యేకు చెడ్డ పేరు వచ్చే విధంగా ప్రవర్తించిన విశాఖ చెందిన పుచ్చ విజయకుమార్, మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు, అతని కుమారుడు చింతకాయల విజయ్, టిడిపి నాయకులు నేతల నాగేశ్వరరావు, కోడి శ్రీనివాసరావులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైసిపి సీనియర్ నాయకులు రాజ బాబు, మామిడి శీను, అల్లంపల్లి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ చైర్పర్సన్ ఆదిలక్ష్మి, స్టేట్ డైరెక్టర్ చోటు, సభ్యురాలు షేక్ రోజా, జాన్, సతీష్ పాల్గొన్నారు.

మళ్లీ జగనే సీఎం కావాలి

విశాలాంధ్ర – బుచ్చయ్యపేట: మళ్లీ ముఖ్యమంత్రిగా మీరే కావాలని కోరుకుంటున్నామని అనకాపల్లి జిల్లా పిసినికాడలో జరిగిన వైయస్సార్ చేయూత 4వ విడత నిధులు విడుదల చేసేందుకు విచ్చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డిని బుచ్చయ్యపేట మండల వైస్ ఎంపీపీ దొండా లలిత నారాయణమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ సమక్షంలో సీఎం జగన్ మోహన్ రెడ్డిని ఆయన గురువారం కలిశారు. ప్రవేశపెట్టిన నవరత్నాలు రాష్ట్ర ప్రజలలో విశేషా ఆదరణ లభించిందని అందువల్ల మరలా ప్రజలు మిమ్మలనే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని సీఎం జగన్ కు ఆయన తెలిపారు.ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలంతా కృషి చేయాలని సీఎం కోరారాని మండల వైస్ ఎంపీపీ లలితా నారాయణమూర్తి తెలిపారు. బుచ్చయ్యపేట మండలం నుంచి పదివేల మెజార్టీ వచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు సీఎం జగన్మోహన్ రెడ్డికి తెలిపారు.చోడవరం నియోజకవర్గ వ్యాప్తంగా 40 వేల ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ని గెలిపించి మీకు బహుమతిగా అందజేస్తామని మండల వైస్ ఎంపీపీ నారాయణ మూర్తి సీఎం కు తెలిపారు.సీఎం జగన్‌ను కలిసేందుకు నాకు అవకాశం కల్పించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కి ధన్యవాదాలు తెలిపారు.

హిందుస్థాన్ పెట్రోలియం కర్మాగారంలో స్వల్ప ప్రమాదం

విశాలాంధ్ర – మల్కాపురం: హిందుస్థాన్ పెట్రోలియం కర్మాగారంలో శుక్రవారం స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. డిహెచ్‌టిఎస్‌ఆర్‌యు యూనిట్లో స్టీమ్ వాటర్ పడి సిఆర్ 3 కంపెనీ చెందిన ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయని యాజమాన్యం తెలిపింది. హుటాహుటిన ప్రథమ చికిత్స నిర్వహించి నగరంలోని ప్రముఖ ప్రముఖ ఆసుపత్రికి తరలించామని ఇద్దరు పరిస్థితి స్థిమితంగా ఉందని చికిత్స కొనసాగుతుందని దీనిపై ఎవరూ ఆందోళన చెందక్కర్లేదని సంస్థలో ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

ప్రమాదవశాత్తు సముద్రంలో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర – యస్.రాయవరం : మండలంలో రేవు పోలవరం సముద్రం తీరంలో ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోయి మృతి చెందిన సంఘటన జరిగింది. స్థానిక ఎస్సై ఏ.విభూషణరావు అందించిన వివరాలు ప్రకారం పాయకరావుపేట గ్రామానికి చెందిన నూకాల మనీష్ (29) అనే వ్యక్తి సముద్ర తీర వద్ద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెల్లడించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

విశాలాంధ్ర – పాయకరావుపేట: మండలంలోని కుమార పురం శివారు రత్నయ్యంపేట గ్రామానికి చెందిన తరుణ్ ఏసు దుర్గా కుమార్ కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్ రూ.లక్ష చెక్కును జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు అందజేశారు. తరుణ్ చిన్నతనం నుండి దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతుండగా వారి తల్లిదండ్రులు అనకాపల్లి వచ్చిన ముఖ్యమంత్రి వద్ద వేడుకోగా సీఎంఆర్‌ఎఫ్ నుండి రూ.లక్ష విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో పన్నీరు పాపారావు, గెడ్డమూరి శ్రీనివాసరావు, నీలాపు బాలకృష్ణారెడ్డి, యజ్జల సత్యనారాయణ, పల్లెల వెంకట్, పేపకాయల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

తాండవ చక్కెర కర్మాగారం కార్మికుల సమస్యలపై వినతి

విశాలాంధ్ర – పాయకరావుపేట: తాండవ చక్కర కర్మాగారం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసినట్లు వైసిపి జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా తెలిపారు. 1964లో ప్రారంభించబడిన చక్కర కర్మాగారం 2020-21 క్రషింగ్ సీజను వరకు చెరకు క్రషింగ్ జరిగిందని తెలిపారు. రెండు జిల్లాల పరిధిలో 224గ్రామాల్లో రైతులను కలిగి ఉన్న చక్కర కర్మాగారాన్ని క్రషింగ్ జరపకుండా మూసి వేశారని తెలిపారు. కార్మికులకు రావలసిన వేతనాలు 2019 నుండి నేటి వరకు చెల్లించలేదని తెలిపారు. పిఎఫ్, చనిపోయిన, రిటైరయిన కార్మికులకు బెనిఫిట్స్ ఇవ్వలేదని తెలిపారు. కర్మాగారం మూతబడటం వల్ల ప్రత్యక్షంగా 400, పరోక్షంగా 20వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. చక్కర కర్మాగారంతోపాటు, కార్మికులకు ఆదుకోవాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసినట్లు దగ్గుపల్లి సాయిబాబా తెలిపారు.

గీతం కెమిస్ట్రీ విభాగం అధిపతిగా డాక్టర్ వేణుగోపాల్

విశాలాంధ్ర – మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయనిక శాస్త్ర విభాగం అధిపతిగా ప్రొఫెసర్ ఎస్.వి.ఎస్ వేణుగోపాల్ నియమితులయ్యారు. దాదాపు 31 సంవత్సరాల బోధనా, పరిశోధనా అనుభవం గల డాక్టర్ వేణుగోపాల్ ఇంజనీరింగ్ కెమిస్ట్రీలో ఎమ్‌ఫిల్ డిగ్రీతో పాటు అనలిటికల్ కెమిస్ట్రీలో పిహెచ్‌డి చేశారు. వ్యవసాయరంగంలో క్రిమిసంహారకాల ప్రభావం, ఆహార ఉత్పత్తులలో రసాయనాలు విశ్లేషణ, ఔషధ రసాయన శాస్త్రంలో నిపుణులు అయిన డాక్టర్ వేణుగోపాల్ 8 మంది పరిశోధకులకు పిహెచ్‌డి గైడ్‌గా మార్గదర్శకం వహించారు. 32 కు పైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని ఉత్తమ పరిశోధనా పత్రాలకు అవార్డులు అందుకున్నారు. గీతం విద్యార్థి వ్యవహారాలు మరియు అడ్మిషన్ల విభాగంలో డిప్యూటీ డైరెక్టర్ హోదాలో సేవలందించారు. పరిశ్రమలలో మెరుగైన సంబంధాలకు కృషి చేయడంతో పాటు విభాగం ద్వారా జాతీయ స్థాయి పరిశోధనా ప్రాజెక్టులు నిర్వహించడానికి కృషి చేస్తానని డాక్టర్ వేణుగోపాల్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా తెలిపారు.

గీతంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర – మధురవాడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం తేది: 08-03-2024న పలు కార్యక్రమాలను నిర్వహించారు.

గీతంలోని వివిధ విభాగాలకు చెందిన మహిళలు, విద్యార్థులు, అధ్యాపకులు హెల్త్ వాక్ లో పాల్గొన్నారు. అలాగే వివిధ సంస్థలలో పనిచేస్తున్న గీతం పూర్వ విద్యార్థులు ముఖ్యంగా మహిళలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమంలో గీతం మహిళా సాధికారిక విభాగం చైర్ పర్సన్ డాక్టర్ వి.బి.శ్రీవిద్య, స్టూడెంట్ లైఫ్ డీన్ డాక్టర్ బాలాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఊరిస్తున్న భీమిలి టికెట్ ఎవరికో...?

అన్ని పార్టీల్లో ఇదే ధోరణి
నాయకులు, కార్యకర్తలు డీలా

విశాలాంధ్ర – ఆనందపురం: రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పే భీమిలి శాసనసభ అభ్యర్థి ఎంపిక ఇప్పుడు రాజకీయ పార్టీలకు తలనొప్పిగానే మారింది. ఈ నియోజకవర్గంలో నుంచి గెలుపొందిన వారు కచ్చితంగా రాష్ట్ర మంత్రివర్గంలో శాసించే పరిస్థితి నెలకొంది. విశాఖ జిల్లాకు ఆయువుపట్టుగా ఉన్న భీమిలి నియోజకవర్గం లో వైసీపీ, టిడిపి జనసేన కూటమి అభ్యర్థుల ఎంపిక పై ఆయా పార్టీల్లో నేతలకు కార్యకర్తలకు తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మరికొద్ది రోజుల్లో జరగనున్న 2024 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అన్ని పార్టీలు నాయకులు తమ తమ అభ్యర్థులను దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఎంపిక చేశారు. కానీ రాష్ట్రంలో అతిపెద్ద నియోజకవర్గం, కీలక ముఖ్యమైన భీమిలి నియోజకవర్గం లో మాత్రం ఇప్పటి వరకు ఏ పార్టీ కూడా తమ అభ్యర్థులను ఇంకా ప్రకటించలేదు. అధికారంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా ఇంకా పూర్తిగా ముత్తం శెట్టి శ్రీనివాస్ యే తమ అభ్యర్థి అని స్పష్టంగా చెప్పలేదు. కాగా భీమిలి అసెంబ్లీ పరిధిలో సుమారుగా 3 లక్షల 50 వేలు పైగా ఓటర్లు ఉన్నారు. బలమైన అభ్యర్థిని ముందుగానే ప్రకటిస్తే, వారికి దీటుగా అభ్యర్థులు ప్రకటించేందుకు కసరత్తు చేస్తారని అన్ని పార్టీల్లోని పూర్తిస్థాయి స్పష్టత రాకపోవడంతో ఆయా పార్టీలో కేడర్ కు తీవ్ర గందరగోళం ఏర్పడింది. 2019 వ సంవత్సరంలో అయితే వైయస్సార్సీపి పార్టీ అభ్యర్థి ముత్తం శెట్టి శ్రీనివాసరావు తక్కువ మెజార్టీతో గెలిచారు. టిడిపి కూడా దగ్గరలో ఓటమిపాలయింది. కాగా ఇప్పుడు టిడిపి, జనసేన జత కట్టిన నేపథ్యంలో ఉమ్మడి అభ్యర్థి ఎవరన్నది ఇంకా పూర్తిగా తేల్చలేదు. జనసేన నుండి ఇప్పటికే పంచకర్ల సందీప్ టికెట్ రేస్ లో తీవ్రంగానే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల జనసేన ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ కూడా భీమిలి లో జనసేన టికెట్ కావాలని కోరుతున్నట్లు తెలుస్తుంది. టీడీపీ నుండి గంటా శ్రీనివాసరావు అయితే బలంగా భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని టిడిపి అధినేత చంద్రబాబుకు చెప్పారని టీడీపీ లో మిస్టర్ ప్రచారం సాగుతుంది. టిడిపి జనసేనల మధ్య భీమిలి టిక్కెట్ పోరు ఇంకా కొనసాగుతూనే ఉంది. గంటా తనకు భీమిలి కావాలని పట్టుబడుతున్నారు. ఈ నియోజకవర్గంలో స్థానికులు కాకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారే శాసించడంపై కొంతమంది స్థానిక నేతలు ఎవరు అసంతృప్తితో ఉన్నారు. స్థానిక నియోజకవర్గ నాయకులకు ఏ పార్టీ అయినా టికెట్ ఇస్తే బాగుంటుందని కోరుతున్నారు.

అయితే భీమిలి టికెట్ మూడు ముక్కలాటాల ఇంకా ఎవరికి ఖరారు ఖరారు కాకపోవడంతో కేడర్లో కన్ఫ్యూజన్ నెలకొంది. భీమిలి నియోజకవర్గం లో ఇప్పుడిప్పుడే ఐక్యత పెరుగుతున్న ఒక సామాజిక వర్గానికి చెందిన స్థానిక నాయకులు కు టికెట్ ఇస్తే భీమిలిలో ఒక లక్షా 50 వేల మంది జనాభా ఆ సామాజిక వర్గం నుండి పార్టీ గెలుపునకు దోహదపడుతుందని అంటున్నారు. ఇటీవల ఆ సామాజిక వర్గానికి చెందిన నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకొని అత్యధికంగా జనాభా ఉన్న స్థానికులకే టికెట్ ఇవ్వాలని ఆల ఇస్తే గెలుపునకు అందరూ సహకరిస్తామని బహిర్గతంగా చెప్పారు. ఏదేమైనా సరే ఏ పార్టీ అయినా స్థానికులకే టికెట్ కేటాయిస్తే బాగుంటుందని, అప్పుడే పార్టీకి మేలు జరుగుతుందని చాలామంది కార్యకర్తలు చెబుతున్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర – చింతపల్లి : – అంతర్జాతీయ మహిళా దినోత్సవం మండలంలోని లోతుగెడ్డ జంక్షన్ గ్రామంలో కే బి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ మండల కో ఆర్డినేటర్ దుక్కెరి గంగమ్మ అధ్యక్షతన కే బి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేబి ఫౌండేషన్ చైర్మన్ కొక్కుల కన్నబాబు, జిల్లా కో ఆర్డినేటర్ వంతల నాగేశ్వరరావు, ముఖ్య సలహాదారుడు తలారి జానకిరామ్, మన్యం గాయకుడు దుడ్డు సత్యనారాయణ లు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్యంలో నెలకొన్న సమస్యలను తాత్కాలికంగా పరిష్కరించడంతో పాటు దీర్ఘకాలిక సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను పరిష్కరించడంలో కేబి ఫౌండేషన్ ముందుందన్నారు. ఇప్పటికే అనేక గ్రామాలలో ఇంకుడు గుంతలు, త్రాగునీటి సమస్యలు, బాలసాధన వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహంలో మరుగుదొడ్ల సమస్యలు పరిష్కరించడం వంటివెన్నో కేబి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం కెబి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థలో పనిచేస్తున్న గర్భిణి మహిళలను ఘనంగా సత్కరించి సీమంతాలు నిర్వహించడంతో పాటు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేబి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ మండల కోఆర్డినేటర్లు దేపురం కుర్మారావు, లువ్వాబు రామన్న దొర, యూట్యూబ్ కళాకారిణి మర్రి వరలక్ష్మి,, చింతపల్లి బాలసదనం వసతి గృహ నిర్వాహకురాలు పిఎల్ లక్ష్మి వసంత కుమారి, లోతుగెడ్డ రేంజ్ ఫారెస్ట్ అధికారిణి చిక్కల విజయ నాగరత్నం, ఆరోగ్య కార్యదర్శి వీ రాజేశ్వరి స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులు, అధిక సంఖ్యలో కేబి ఫౌండేషన్ అభిమానులు పాల్గొన్నారు.

మన్యంలో మహిళలకు పెద్ద పీట వేసిన ప్రభుత్వం వైకాపా అని పాడేరు ఎమ్మెల్యే కే భాగ్యలక్ష్మి చింతపల్లి ఎంపీపీ కే అనూష దేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే గాక, మన్యంలో మహిళలకు అధిక ప్రాధాన్యతనిచ్చిన ఏకైక ప్రభుత్వం వైకాపా అని అన్నారు. నేడు మన్యంలో ఉన్నతాధికారులుగా ఉన్న అల్లూరి జిల్లా కలెక్టర్ విజయ సునీత, సబ్ కలెక్టర్ దాత్రి రెడ్డి, జాయింట్ కలెక్టర్ గా భావన లతో పాటు, ప్రజా ప్రతినిధులుగా అరకు పార్లమెంట్ సభ్యురాలిగా గొడ్డేటి మాధవి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్మన్ గా జల్లిపల్లి సుభద్ర, పాడేరు నియోజకవర్గ శాసన సభ్యురాలుగా తాను (భాగ్యలక్ష్మి), జి మాడుగుల జడ్పిటిసిగా మత్స్యరాస వెంకటలక్ష్మి, చింతపల్లి, జీకే వీధి ఎంపీపీలుగా కే అనూష దేవి, బి కుమారి, ఇదే క్రమంలో చింతపల్లి మండలంలో 17 పంచాయతీలకు గాను 10 మంది సర్పంచులు మహిళలు ఉన్నారని, అదే క్రమంలో 20 ఎంపీటీసీలకు గాను 12 మంది మహిళలు ఎంపీటీసీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని వారు గుర్తు చేశారు. ఈ విధంగా ఏ రంగంలో చూసిన మహిళలకు అధిక ప్రాధాన్యత నిచ్చిన ఏకైక ప్రభుత్వం (వైకాపా) తమదే అన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని మరలా అధికారంలోకి తీసుకు రావలసిన బాధ్యత మహిళా లోకం పై ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

పాయకరావుపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పలువురి మహిళలను ఘనంగా సన్మానించారు. పెదిరెడ్డి సరస్వతి, బాలేపల్లి సూర్యకాంతం, పాలంకి సరస్వతి దేవి లను సన్మానించారు. ఈకార్యక్రమంలో సంస్థ చైర్మన్ బాలేపల్లి చిన్న, వైస్ చైర్మన్ కొత్తపల్లి చిట్టిబాబు, కన్వీనర్ యేల్చూరి వెంకట సత్య ప్రసాద్, ఘనసాల వెంకటేశ్వరరావు, కంభంపాటి రమణ, వంగలపూడి రాజా తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీప్రకాష్ విద్యాసంస్థలో జరిగిన కార్యక్రమంలో మండంలోని మంగవరం మహిళా పోలీస్ తోట సాయి చరిష్మాను ఘనంగా సన్మానించారు.

పెందుర్తి: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పెందుర్తి మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. కైట్స్ స్కిల్ డెవలప్మెంట్ విద్యాలయం మేనేజింగ్ డైరెక్టర్ గొర్లె రామనాయుడు ఆ సంస్థలో వేడుకలు నిర్వహించి మహిళా సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలు పాత్ర వెలకట్టలేనిదని ముఖ్యంగా కుటుంబం వ్యవహారాలలో వారి శక్తి సామర్థ్యాలు అమోఘమని కొనియాడారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి ప్రధాని నరేంద్ర మోడీ చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. ఆదర్శ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్.తియో ఫిలస్, ప్రిన్సిపల్ ఎన్. ఈ. ఫ్లోరాలు కళాశాల మహిళా సిబ్బందిని ఘనంగా సత్కరించి సమాజాభివృద్ధిలో మహిళల పాత్రను వివరించారు. జీవీఎంసీ 93వ వార్డు పరిధిలోని నాయుడు తోట వద్ద గల శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీలు ఆత్మకూరి కృష్ణ కుమార్, విజయ్ కుమార్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కే బంగార్రాజులు ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని సత్కరించి వారి సేవలను కొనియాడారు. ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మహిళా దినోత్సవం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీఉల్లా పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సిపిఎం మహిళా నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి మహిళల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

గోపాలపట్నం: స్థానిక ఎన్.ఎస్.టి.ఎల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విశాఖపట్నంలోని డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ప్రధాన నౌకా పరిశోధనా ప్రయోగశాల అయిన నావల్ సైన్స్ %ఉ% టెక్నలాజికల్ లాబొరేటరీ లో మోహపాత్ర మానసి ఆడిటోరియంలో మహిళా ఉద్యోగులు, పురుష ఉద్యోగుల జీవిత భాగస్వాముల క్రియాశీల భాగస్వామ్యంతో సముచితమైన రీతిలో"ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్" అనే థీమ్‌తో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఎన్ఎస్‌టిఎల్ లోని మహిళా ఉద్యోగుల సంక్షేమం కోసం , సౌకర్యవంతమైన పని వాతావరణాన్ని సృష్టించడానికి ఏర్పాటు చేసిన మహిళా సెల్, ఫిర్యాదు సెల్, గ్రీవెన్స్ సెల్ వంటి వివిధ కమిటీల వివరాలను తెలిపారు. మహిళా సోదరభావాన్ని ప్రశంసించారు. అతను వివిధ బహుముఖ ప్రజ్ఞాశాలి మహిళా వ్యక్తిత్వాలను వివరించాడు మరియు వారి జీవనశైలిని అనుసరించాలని సూచించారు.

నర్సీపట్నం : మహిళలు, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో, ఉన్నత స్థాయికి ఎదగడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ,మహిళా అభ్యున్నతికి కృషి చేస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నర్సీపట్నం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని మహిళా ప్రజా ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే సతీమణి కళావతి ,ఎమ్మెల్యే గణేష్ నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, సర్పంచులు ,ఎంపీటీసీలు, జడ్పీటీసీలను ఆహ్వానించి ప్రత్యేకంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళల పేరుతో ఇవ్వటం ద్వారా వారికి ఆర్థికంగా చేయూత లభిస్తున్నదని చెప్పారు. ఇళ్ల స్థలాలు మహిళల పేరుతో ఇవ్వటం ద్వారా ఆస్తి హక్కు కల్పించడం జరిగిందన్నారు. చేయూత పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. మహిళా అభ్యున్నతి కోసం రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కట్టుబడి ఉన్నారని ఎమ్మెల్యే గణేష్ అన్నారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే గణేష్, కళావతి దంపతులు ఘనంగా సన్మానించారు.

మారేడుమిల్లి: మండల కేంద్రమైన మారేడుమిల్లి లోని గిరిజన గురుకుల పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎస్.సత్యవేణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో పాఠశాల పురుష సిబ్బంది ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రిన్సిపాల్ కేక్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ సత్యవేణి మాట్లాడుతూ తన తల్లి చిన్ననాటి నుండి మంచి సంస్కారంతో, విద్యాబుద్ధులతో పెంచి పెద్దచేశారు అన్నారు . ప్రతీ తల్లి తన పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి పెంచాలని, ప్రతీ స్త్రీ ని గౌరవించే సంస్కారం నేర్పించాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళా సిబ్బంది అందరికీ చిరు కానుకలు అందించారు. వైస్ ప్రిన్సిపాల్ రత్నశ్రీ మాట్లాడుతూ పాఠశాల పురుష సిబ్బంది తోబుట్టువులుగా భావించి మహిళా సిబ్బంది కి అందించిన చిరు కానుకలు ఎంతో విలువైనవని ప్రతీ స్త్రీ గౌరవించే విధంగా ఉన్నాయని కొనియాడారు.అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విజేత లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతర సిబ్బంది, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

గాజువాక సిటీ: గాజువాక చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ స్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని డైరెక్టర్స్ పాలవలస.భాస్కర రావు , రమాదేవి ఘనంగా సత్కరించి, గౌరవించారు. ఈ సందర్భంగా భాస్కర రావు మాట్లాడుతూ ఇటు సమాజంలోనూ అటు కుటుంబం లోనూ మహిళల పాత్ర విశిష్టమైనదని, మహిళలు లేకపోతే సమాజం స్తంభించిపోతుందని కనుక మహిళలు అన్ని వేళల, అన్ని చోట్ల పూజ్యనీయులని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయిని శ్రీమతి కె.విజయ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినిలు పద్మ,శైలజ, సరోజిని,అమరావతి,శ్వేతగౌరీ, రాణి, ప్రణతి,మౌనిక తదితరులు పాల్గొన్నారు.